

www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 4 డిసెంబర్ 2024
5
తిరుపతి



నేడు పిఎస్ఎల్వి 'సి-59' రాకెట్ ప్రయోగం



ప్రజాశక్తి - సూళ్లూరుపేట శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి బుధవారం పిఎస్ఎల్వి సి-59 రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. షార్‌లోని మొదటి ప్రయోగ వేదికపై ఇప్పటికే అనుసంధానం పనులు పూర్తయ్యాయి. ఈ రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 మిషన్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ ప్రయోగం ద్వారా ఆకాశంలో కత్రిమ సూర్యగ్రహాన్ని సష్టించేందుకు, సూర్యుడు యొక్క బాహ్య వలయం కరోనాని అధ్యయనం చేసేందుకు ప్రయత్నం జరుగుతుంది. కౌంట్ డౌన్ ప్రక్రియ మంగళవారం 2 గంటల 38 నిమిషాలకు ప్రారంభమైంది. ఇది నిరంతరం25 గంటల30 నిమిషాల పాటు కౌంట్ డౌన్ ప్రక్రియ కొనసాగుతుంది. బుధవారం సాయంత్రం 4.08 నిమిషాలకు పిఎస్ఎల్వి సి-59 ప్రయోగం.ఇందుకు సంబంధించి వీక్షకులను ఇప్పటికే ఇస్రో ఆహ్వానించింది. షార్ లోని గ్యాలరీ నుంచి రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు ఆన్లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకున్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలి

ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలి

శెట్టిపల్లి 'స్థలాల' బాధితులకు న్యాయం చేయాలి

విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దు

మహాసభ తీర్మానాలపై జిల్లావ్యాప్త ఉద్యమాలు

సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు



మహాసభలో చేసిన తీర్మానాలను వివరిస్తున్న జిల్లా కార్యదర్శి వి.నాగరాజు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలని, తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం వేమన విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ సిపిఎం జిల్లా మహాసభలు డిసెంబర్ 1, 2 తేదీల్లో సత్యవేడులో జరిగాయని, పలు తీర్మానాలు చేసి ఏకగ్రీవంగా ఆమోదించామన్నారు. ఈ తీర్మానాలపై భవిష్యత్‌లో జిల్లావ్యాప్త ఉద్యమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. తిరుపతి జిల్లాలో వనరుల అవకాశం పుష్కలంగా ఉన్నా వినియోగించడంలో పాలకులు వైఫల్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఈ జిల్లా ఆధ్యాత్మిక యాత్రాస్థలంగానే కాకుండా విద్యా కేంద్రంగానూ, పారిశ్రామిక, పర్యాటక, వ్యవసాయ, టూరిజం, కలంకారి, నేత, సముద్ర ఉత్పత్తుల కేంద్రంగా విరాజిల్లుతుందన్నారు. ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. టీటీడీ బడ్జెట్ 5వేల కోట్ల రూపాయల ఆదాయం ఉన్నా జిల్లా ప్రజల అవసరాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు చేయడం లేదన్నారు. టీటీడీ ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులు, వృత్తులు చేసుకునే వారి భద్రతకు హామీ ఇవ్వాలని అన్నారు. విద్య వైద్య రంగాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తిరుపతి నీటి అవసరాలు, పారిశుద్ధ నిర్వహణ బాధ్యతలు టిటిడి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, వెంకటగిరి కేంద్రాలలో దేవాదాయ శాఖకు వస్తున్న ఆదాయం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్వహించాలని పేర్కొన్నారు. శెట్టిపల్లి భూ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అర్హులైన పేదలకు ఉచితంగా రెండు సెంట్లు భూమిలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. మన్నవరం బెల్ పరిశ్రమను పునరుద్ధరించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, తిరుపతిలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా హాస్టల్ సంఖ్య పెంచాలని కోరారు. టిటిడి విద్యాసంస్థల్లో నాణ్యమైన భోజనం అందించి, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేసి స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయకుండా చూడాలన్నారు. ప్రతి నెలా ట్రూ అఫ్ చార్జీలు పెంచేది మానుకోవాలన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించే విధంగా ప్రభుత్వం ప్రకటన చేయాలన్నారు.

పులికాట్ సరస్సును అభివృద్ధి చేసి మత్స్యకారుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. పవర్‌లూం కార్మికులకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు కల్పించాలని, 12 శాతం ఉన్న జీఎస్టీ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆస్తి పన్నులను వెంటనే రద్దుచేసి పట్టణ ప్రజలపై భారాలు లేకుండా చూడాలన్నారు. మద్యపాన నిషేధం దశలవారీగా అమలు చేయాలని, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు అరికట్టి వారికి రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం చట్టాలను తీసుకురావాలని కోరారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి సాగు తాగు తాగునీరు ఇచ్చేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి, టి సుబ్రమణ్యం, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ లక్ష్మీ, మాధవ్, సాయి లక్ష్మి, హరినాథ్, వేణు పాల్గొన్నారు.



ప్రాజెక్టు పనుల పురోగతిని వెల్లడించిన తెలుగుగంగ చీఫ్ ఇంజనీర్ మల్లికార్జున్‌రెడ్డి

కళ్యాణీ డ్యాంకు 'అడవిపల్లి' నీరు

● తిరుపతిలో తొలగనున్న తాగునీటి కష్టాలు ● కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు రూ.200 కోట్లు ● తెలుగుగంగ చీఫ్ ఇంజనీర్ మల్లికార్జున్‌రెడ్డి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి ప్రజల దాహార్తి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు ఇరిగేషన్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. కళ్యాణి డ్యాం ద్వారా ప్రజలకు మరింత ఎక్కువ నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నారు. కేవలం వర్షాధారంపై ఆధారిపడిన కళ్యాణ్ డ్యాంకు ఇకపై చిత్తూరు జిల్లా కె.వి పల్లి మండలం సమీపంలో ఉన్న అడవిపల్లి రిజర్వాయర్ ద్వారా కళ్యాణి డ్యామ్‌కు గ్రావిటీ ద్వారా నీటిని నింపి తిరుపతి వాసులకు దాహార్తిని తీర్చడానికి చర్యలు చేపట్టారు. హంద్రీనీవా బ్రాంచ్ కెనాల్ ద్వారా 59వ కిలోమీటర్ వద్ద లిఫ్ట్ పెట్టి అడవి పల్లి రిజర్వాయర్ తో మొత్తం ఐదు చెరువులకు నీళ్లు నింపి, కళ్యాణి డ్యాం కూడా గ్రావిటీతో నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం 87 కోట్ల రూపాయలు పనులకు అనుమతులు ఇచ్చింది. అడవి పల్లి రిజర్వాయర్ పరిధిలోని మూలపల్లి చెరువు, కొండంపల్లి, నాగపట్ల, వెంకట రాయుని చెరువు నింపిన తర్వాత కళ్యాణి డ్యాం నింపి తిరుపతి వాసులకు తాగునీరు గ్రావిటీతో సరఫరా చేయనున్నారు. వీటికి సంబంధించిన పనులు చేపట్టడానికి ఎన్టీఆర్ తెలుగు గంగా చీఫ్ ఇంజనీర్ మల్లి కార్జున్ రెడ్డి చర్యలు చేపట్టారు. ఈ పనులు చేపట్టేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంతో తిరుపతి, తిరుమల వచ్చే యాత్రికులకు తాగునీటి సమస్య త్వరలోనే తీరనుంది. ఇటు కళ్యాణి డ్యాంతో పాటు అటు ఐదు చెరువులు నిండనున్నాయి. గ్రావిటీ ద్వారా కళ్యాణి డ్యాం నింపడం వల్ల 120 రోజుల పాటు తిరుపతి వాసులకు తాగునీటిని రోజూ సరఫరా చేయవచ్చు. కళ్యాణి డ్యాం 910 మిలీనియం క్యూబిక్ ఫీట్ కలిగి ఉంది. గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాల వల్ల ఈ నీళ్లు రోజు మార్చి రోజు వినియోగించుకుంటే తిరుపతి వాసులతో పాటు తిరుమల వాసులకు ఐదు నెలలు వాడుకోవచ్చు. గ్రావిటీ ద్వారా కళ్యాణి డ్యాం నింపితే తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులకు కొంతవరకు శ్రమ తగ్గుతుంది

కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు రూ.200 కోట్లు మంజూరు

ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు అనుమతులు ఇచ్చింది. ఎన్టీఆర్ తెలుగు గంగ చీఫ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో టెండర్లు పిలవడానికి చర్యలు చేపట్టారు. సుమారు 120 కిలోమీటర్ల వరకు పనులు చేపట్టనున్నారు ఈ పనులు పూర్తయితే కుప్పం నియోజకవర్గంలో నీటి సమస్య కొంతవరకు తగ్గే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇరిగేషన్ పనుల్లో వేగం పెరిగింది. దీనికి ఎన్టీఆర్ తెలుగు గంగ చీఫ్ ఇంజనీర్ మల్లికార్జున్ రెడ్డి యుద్ధ పాతిపదిపదికన పనులు చేపడుతున్నారు.

భారీ వర్షాలకు 11 చెరువులు ఫుల్

బంగాళాఖాతం అల్పపీడం తుఫాను తో తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల్లో భారీ వర్షాలు కురిసాయని 11 చెరువులు పూర్తిస్థాయిలో నిండాయని ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ మల్లికార్జున్ రెడ్డి 'ప్రజాశక్తి'కి తెలిపారు ఎక్కడా చెరువులు భారీ వర్షాలకు తెగిపోలేదని చెప్పారు. తిరుపతి జిల్లాలో కాళంగి రిజర్వాయర్, అరణియార్, మల్లిమడుగు, కష్టాపురం ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండాయని చెప్పారు. ఈ నాలుగు జిల్లాల్లో భారీ వర్షాలు పడటం వల్ల చిన్న చిన్న చెరువులు కూడా నిండినట్టు పేర్కొన్నారు.

మఠం ఆస్తులను ఆక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శ్రీ స్వామి హథీరాంజీ మఠానికి చెందిన ఆస్తులను ఎవరు ఆక్రమించిన చట్టపరమైన చర్యలు తప్పవని మఠం పరిపాలనాధికారి కేఎస్ రామారావు హెచ్చరించారు. మంగళవారం తిరుపతి నగర పరిధిలోని సర్వేనెంబర్ 266/3ఎలో శ్రీ స్వామి హథీరాంజీ మఠంకు చెందిన ఏడు సెంట్ల భూమి ఉందని, తిరుపతి ఏఐఆర్ రోడ్డుకు ఆనుకుని ఉండడంతో భూమి విలువ కోట్లలో ఉందన్నారు. తమ భూమిని రక్షించుకోవడానికి మఠం సిబ్బంది ప్రహరీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే నిర్మాణం జరుగుతున్న సమయంలో పక్క భవనానికి చెందిన చంద్రమోహన్ రెడ్డి మఠం సిబ్బందితో వాగ్వాదం చేసి ప్రహరీ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. దీనిపై మఠం పరిపాలన అధికారి కేఎస్ రామారావు స్పందిస్తూ మఠం ఆస్తులను అన్యాక్రాంతం చేసి ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేస్తే ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, మఠం కార్యకలాపాలకు అడ్డొస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

హథీరాం బావాజీ ఆస్తులను కాపాడాలని నిరసన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

హథిరాం బావాజీ ఆస్తులను కాపాడాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం, హథీరాం బావాజి ఆలే ట్రస్ట్ అధ్యక్షుడు భూక్య శివ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఢిల్లీలో జంతర్ మంతర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారికి ప్రియమైన శిష్యుడైన హథిరాం బావాజీ ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోక పోవడం అన్యాయం అన్నారు. తిరుపతిలో హాథిరాంజి బావాజీ ఆలయ నిర్మాణం చేపడుతుంటే దాన్ని అడ్డుకోవడం దారుణమని అన్నారు. శ్రీవారితో పాచికలు ఆడిన హాథిరాంజి బావాజీ విగ్రహాన్ని తక్షణమే ఏర్పాటు చేసేందుకు ప్రధాని మోడీ ఆదేశాలు జారీ చేశారని, ఇక్కడ ఉన్న అధికారులు వాటిని పాటించాలని కోరారు, హథీరాం బావాజీ ఆస్తులు కాపాడాలని తాము పోరాటం చేస్తుంటే అధికారులు వాటికి విరుద్ధంగా పనిచేయడం శోచనీయమన్నారు.



ఎస్వీయూలో మత విద్వేషాలకు తావివ్వొద్దు

వీసీకి విద్యార్థిసంఘాల వినతి

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో ఇంజినీరింగ్ ఈఈఈ విభాగం ప్రొఫెసర్ చెంగయ్య పైన జరిగిన భజరంగ్ దళ్ గూండాల దాడిని ఖండిస్తూ, వర్సిటీ తరగతి గదుల్లో అన్యమత ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వర్సిటీ ఇన్‌చార్జ్ ఉపకులపతి అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడుకి విద్యార్థి సంఘాల నేతలు (ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ, టిఎన్ఎస్ఎఫ్, జిఎన్ఎస్, బిసి యూనియన్, జెబిఎన్ఎస్‌యు) మంగళవారం వినతి పత్రాన్ని అందజేశాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు చిన్న, అక్బర్, రవి, ఆర్కే నాయుడు, రామ్మోహన్, అశోక్, మల్లికార్జున, శివశంకర్ నాయక్, మహేంద్ర నాయక్ మాట్లాడుతూ గత 70 సంవత్సరాల యూనివర్సిటీ చరిత్రలో ఏనాడూ లేనివిధంగా మతాల ప్రస్తావన రావడం దారుణమని, బయటి వ్యక్తులు వర్సిటీ ప్రొఫెసర్ల మీద దాడి చేయడం వర్సిటీ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా ఉందని అన్నారు. కొందరు ప్రొఫెసర్లు ప్రభుత్వం దగ్గర జీతాలు తీసుకుంటూ తరగతిగదిలో ఇటువంటి అన్యమత ప్రచారాలు చేయడం ఏమాత్రం సరికాదని, ఇకపై మతాలకు సంబంధించిన కార్యక్రమాలకి వర్సిటీలో ఎటువంటి అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. ఎంతోమంది పేద విద్యార్థులు కులాలకు మతాలకు అతీతంగా ఇక్కడ చదువుకుంటున్నారని, ఇక్కడ చదివిన వాళ్లు ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారని, ఇలాంటి మతపరమైన సంఘటనలు జరగడం వల్ల వర్సిటీ విద్యార్థుల్లో అలజడులు చెలరేగి విద్యార్థుల మధ్య మత సంఘర్షణలకు దారి తీసే అవకాశం ఉందని వాపోయారు. ఇలాంటి సంఘటనలు ముందు వర్సిటీలో జరగకుండా, బయటి వ్యక్తులు వర్సిటీలోకి రాకుండా సెక్యూరిటీని నియమించాలని వాళ్లు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రంజిత్, అశోక్, బషీర్, రాజు, వినోద్ ,భార్గవ్ పాల్గొన్నారు.

ఎస్వీయూ ఘటనపై విచారణకు విసి ఆదేశం

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగిన ఘటనలపై వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు విచారణకు ఆదేశించారు. ఉపకులపతి ఆదేశాలతో రిజిస్ట్రార్ దీనిపైన వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య సుధారాణి, ఆచార్య జి శ్రీనివాస్, ఆచార్య నరసయ్య, ఆచార్య వెంకటేశ్వర్లుతో నిజ నిర్ధారణ కమిటీ వేశారు. విచారణ అనంతరం తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఈ ఘటన పై ఉపకులపతి పోలీస్ విచారణకూ ఆదేశించారు.



యూనివర్సిటీలో మత విద్వేషాలకు తావివ్వొద్దని వీసీకి వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

పంచమి తీర్థానికి విస్తృత ఏర్పాట్లు : జేఈవో

ప్రజాశక్తి -తిరుమల

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల చివరిరోజైన 6న శుక్రవారం పంచమితీర్థానికి విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ జెఈవో వీరబ్రహ్మం తెలిపారు. తిరుచానూరులోని పద్మ సరోవరానికి నాలుగు వైపులా పంచమితీర్థం ఏర్పాట్లను టీటీడీ అధికారులతో కలిసి జెఈవో మంగళవారం తనిఖీ చేశారు. భక్తులు ఇబ్బందులు పడకుండా పుష్కరిణిలోనికి ప్రవేశించేందుకు, తిరిగి బయటకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కర స్నానం అనంతరం భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన షెడ్లను పరిశీలించారు. ముందుగా నవజీవన్ కంటి ఆసుపత్రి వద్ద, తోళ్ళప్ప గార్డన్స్‌లో, ఎస్వీ హైస్కూల్, పూడి రోడ్డులో హోల్డింగ్ పాయింట్లును టిటిడిలోని వివిధ విభాగాల అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం జెఈవో మీడియాతో మాట్లాడుతూ, పంచమితీర్థానికి వచ్చే భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు పటిష్టంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల కోసం 120 అన్నప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా క్యూలైన్లలోని భక్తులకు అవసరమైన తాగునీరు, అల్పాహారం, అన్నప్రసాదాలు, మజ్జిగ పంపిణీ చేస్తామన్నారు. 5వ తేదీ సాయంత్రం నుండి హోల్డింగ్ పాయింట్లలోనికి భక్తులను అనుమతిస్తామని తెలిపారు. పంచమి తీర్థం మధ్యాహ్నం 12 గంటలకు మొదలవుతుంది. ఎఫ్ ఎ అండ్ సీఎవో బాలాజీ, సీఈ సత్యనారాయణ, ఎస్ఈ లు జగదీశ్వర్ రెడ్డి, వేంకటేశ్వర్లు, అన్నప్రసాదం స్పెషల్ ఆఫీసర్ శాస్త్రీ, వీజీవో సదాలక్ష్మి, ఏవీఎస్వో సతీష్ కుమార్ పాల్గొన్నారు.

దర్శన క్యూలైన్లలో టీటీడీ చైర్మన్ తనిఖీలు

తిరుమలలోని శ్రీవారి దర్శన క్యూలైన్లలో టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఏటీజీహెచ్ వద్దనున్న స్లాటెడ్ సర్వ దర్శన క్యూలైన్లను పరిశీలించి నారాయణగిరి షెడ్ల వద్దకు చేరుకున్నారు. అనంతరం ఫుట్ పాత్ హాల్ ను తనిఖీ చేసి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ లో టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. కొందరు భక్తులు లడ్డూలు రుచికరంగా, నాణ్యంగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. మరికొందరు భక్తులు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనంలో తమకు దర్శనం మరింత త్వరగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని ఛైర్మన్‌ను కోరారు.



జాతీయస్థాయి ఛాంపియన్‌షిప్‌లో టిటిడి సత్తా

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఇటీవల కర్ణాటకలో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ లో టీటీడీ నిఘా, భద్రతా అధికారులు సత్తా చాటారు. ఈ సందర్భంగా టీటీడీ సీవీఎస్వో శ్రీధర్, టీటీడీ ఈవో జె.శ్యామల రావును టీటీడీ పరిపాలన భవనంలోని ఆయన ఛాంబర్ లో మంగళవారం కలిసి టీటీడీ వీజీవోలు రామ్ కుమార్, సురేంద్రలు పతకాలు సాధించినట్లు వివరించారు. నవంబర్ 26 నుండి 30వ తేదీ వరకు బెంగళూరులోని కబ్బన్ పార్క్‌లోని కెఎస్ ఎల్ టీఎస్ (కర్ణాటక స్టేట్ లాన్ టెన్నిస్ స్టేడియం)లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ 25వ ఆల్ ఇండియా పోలీస్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2024 ను నిర్వహించారు. ఈ పోటీల్లో సీఐఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎన్ఎస్జీ సహా మొత్తం 20 రాష్ట్ర పోలీసు బందాలు, పారామిలటరీ బలగాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో వింగ్ వీజీవో రామ్‌కుమార్ వెటరన్ డబుల్స్‌లో రజత పతకాన్ని పొందగా, వీజీవో ఎ.సురేంద్ర ఓపెన్ టెన్నిస్ సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో రెండు రజత పతకాలు పొందారు. పతకాలు సాధించిన టీటీడీ వీజీవోలు రామ్ కుమార్, సురేంద్రలు తిరుమలలోని అడిషనల్ ఈవో కార్యాలయంలో అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి పతకాలు సాధించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వీజీవోలను అడిషనల్ ఈవో అభినందించారు.



'దిశ' ఏ దశలో ఉంది? : ఎంపి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'ఆంధ్రప్రదేశ్ దిశ బిల్లు 2019' బిల్లు ప్రస్తుతం ఏ దశలో ఉందని మంగళవారం పార్లమెంట్‌లో తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి ప్రశ్నించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ సమాధానం ఇస్తూ 'దిశ' బిల్లు అనుమతి కోసం స్వీకరించామన్నారు. మహిళా భద్రతా విభాగం, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిశీలించాలని మరింత స్పష్టత కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపారని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పందన కోసం వేచి ఉన్నామని తెలిపారు.

'శ్రీసిటీ'లో బెలారస్ వాణిజ్య ప్రతినిధుల బృందం

ప్రజాశక్తి- వరదయ్యపాలెం

వ్యాపార పర్యటనలో భాగంగా బెలారస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధుల బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించింది. దయానా తురవా నేతత్వంలో 14 మంది ప్రతినిధులు ఈ పర్యటనకు విచ్చేయగ, శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్మెంట్) పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, పారిశ్రామిక అనుకూలతలు, ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాలను వారికి వివరించారు. ఈ పర్యటనపై హర్షం వ్యక్తం చేసిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, భారత్, బెలారస్ దేశాల మధ్య వ్యాపార బంధం మరింత బలపడేందుకు ఈ పర్యటన అత్యంత కీలకమైనదిగా తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఫిబ్రవరి 27 నుంచి అంతర్జాతీయ భాషా ఉత్సవాలు


ప్రజాశక్తి - క్యాంపస్

తెలుగు భాషా పరిరక్షణ లక్ష్యం కోసం ఫిబ్రవరి 27వ తేదీ నుంచి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ తెలుగు భాష ఉత్సవాలను నిర్వహించనున్నారు. తెలుగు అధ్యయన విభాగం - ప్రాచ్య పరిశోధనా సంస్థ - బెంగళూరుకు చెందిన తెలుగు సంపద సంస్థలు సంయుక్తంగా రెండు రోజులపాటు నిర్వహించనున్నాయి. ఇందుకు సంబంధించిన ఉత్సవాల గోడపత్రికను ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య సీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వస్తున్న అనేక మార్పుల కారణంగా భాషా, సాహిత్య రంగాల్లోనూ మార్పులు చేర్పులు అవసరమన్నారు. సాహిత్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత వినియోగించుకోవలసిన అవసరం ఉందన్నారు. తెలుగు పరిశోధకులు, కళాశాల, విశ్వవిద్యాలయ స్థాయి అధ్యాపకులు, సాహిత్యాభిమానులు ఈ సదస్సులో పరిశోధన పత్రాలను సమర్పించవచ్చని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ, ఓఆర్ఐ డైరెక్టర్ ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు, డిఓఏ డైరెక్టర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి- రేణిగుంట

రేణిగుంట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వివాదాలకు, అవినీతికి కేంద్ర బిందువుగా మారింది. ఇక్కడ పనిచేస్తున్న అధికారులు సిబ్బంది మధ్య అవినీతి ఆరోపణలతో పాటు ఆధిపత్య పోరు వల్ల మంగళవారం రిజిస్ట్రేషన్ శాఖ అడిషనల్ ఐ.జి ఉదయ భాస్కర్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. గతంలో ఇక్కడ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన వారు ప్రభుత్వ భూములు, వివాదాస్పదమైన భూములు రిజిస్ట్రేషన్లు చేసి అక్రమంగా సంపాదించారు. మరో అధికారి ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ రూపంలో రావలసిన ఆదాయాన్ని సుమారు 22 లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారని ఆ అధికారిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అప్పటినుంచి రేణిగుంట రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్ అధికారిని నియమించకుండా ఇన్‌ఛార్జిల పాలన సాగుతుంది. అయితే ఇన్‌ఛార్జిల పాలనలోనూ ఇష్టం వచ్చినట్టు అనేక వివాదాస్పదమైన భూములు రిజిస్ట్రేషన్లు చేసి లంచాలు భారీ ఎత్తున పొందుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. భూముల రికార్డులు తారుమారు చేసినట్టు ఆరోపణలు రావడంతో రిజిస్ట్రేషన్ శాఖ అడిషనల్ ఐజీ తనిఖీకి రావడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. రిజిస్ట్రార్, ఆఫీసు సిబ్బందిని బయటకు పంపి పలు రికార్డులను, కంప్యూటర్లను పరిశీలించి, పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సోమవారం ఉదయం 11 గంటల నుంచి తనిఖీలు కొనసాగుతున్నాయి. ఈ ప్రభావం రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి.





ఏకలవ్య గురుకులంలో ఆధిపత్య పోరు

రోడ్డెక్కిన విద్యార్థులు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ

సత్యవేడు నియోజకవర్గం బుచ్చినాయుడు కండ్రిగ గురుకుల పాఠశాలలో ఆధిపత్య పోరు మధ్య విద్యార్థులు బలవుతున్నారు. విద్యార్థిని ఉపాధ్యాయుడు లైంగికంగా వేధించాడన్న నెపంతో అతనిని బదిలీ చేయడంతో విద్యార్థులు నిరసన తెలిపారు. పాఠశాలలో ఆధిపత్య పోరు వల్ల తమకు బాగా చదువు చెప్పే ఉపాధ్యాయుని అకారణంగా బదిలీ చేస్తున్నారని, బదిలీ ఆపే వరకూ తమ నిరసనను కొనసాగిస్తామని విద్యార్థులు కళాశాలలో బైఠాయించారు. తమ బాధలను ప్రిన్సిపాల్‌కు పలుమార్లు చెప్పినా పట్టించుకునే పరిస్థితి లేకపోగా, తమను టార్గెట్ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కలెక్టర్ వచ్చి తమ గోడు వినేంత వరకూ తమ నిరసనను కొనసాగిస్తామని విద్యార్థులు తెలిపారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ ఐ.సుబ్రమణ్యం, ఎస్ఐ విశ్వనాథనాయుడు, ఎంపిడిఓ త్రివిక్రమరావు, ఎంఇఒలు రవీంద్రనాథ్, సుబ్రమణ్యం, జిల్లా ట్రైబల్ అధికారి సూర్యనారాయణలు ప్రిన్సిపాల్‌తోనూ, విద్యార్థులతోనూ చర్చలు జరిపారు.

నీట మునిగిన మిరప పంటలు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ

వారం రోజులుగా తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు 'మిరప' పైర నీట మునిగిందని రైతులు లబోదిబోమంటున్నారు. కారణమెట్ట గ్రామంలో మమేష్‌కు సంబంధించిన మిరప, వరి పంటలు నీట మునిగాయి. పంట నీట మునిగి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు. **రామచంద్రాపురంలో..** పేరూరు చెరువుకు స్వర్ణముఖి వరద నీరు మళ్లించారు. పేరూరు చెరువులో మంగళవారం ఎంఎల్ఎ పులివర్తి నాని జలహారతి పట్టారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం స్వర్ణముఖి నది నుంచి పేరూరు చెరువుకు ఉన్న ఫీటర్ ఛానల్‌ను మరమ్మతులు చేయించామన్నారు.

ఆదర్శం ముందు అంధత్వం ఎంతో చిన్న..

ప్రజాశక్తి -పెళ్లకూరు: ఆదర్శం ముందు అంధత్వం ఎంతో చిన్నదని ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా మంగళవారం పెళ్లకూరు మండలం తాల్వాయిపాడు గ్రామంలో భవిత ఉపకేంద్రంలో ప్రత్యేక ప్రతిభాంతుల దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూలు ప్రధానోపాధ్యాయులు దొరస్వామి, ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులను చులకనగా చూడకూడదన్నారు. భవ్య స్కూల్ టీచర్స్ మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపాలని వారంలో ఒకరోజు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరఫీ ఉంటుందని ప్రత్యేక అవసరాల గల విద్యార్థులకు వున్న సౌకర్యాలు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో భవిత ఉపాధ్యాయులు వనిత, వైష్ణవి , ఆలూరు సుబ్బరామయ్య,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బుచ్చి నాయుడుకండ్రిగ: మండలంలోని భవిత పాఠశాలలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈవోలు రవీంద్రనాథ్, ముని సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరి, భవిత పాఠశాల ఉపాధ్యాయురాలు పిజి నయోమి పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఎంఈవో హెచ్ ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 'వైకల్యం శరీరానికే గాని మనసుకు కాదు" అని అన్నారు. భవిత కేంద్రాల్లో ప్రత్యేక ప్రతిభావంతులకు వున్న సౌకర్యాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈవో 2 జనార్ధన్‌రాజు, ప్రధానోపాధ్యాయులు శ్రీచంద్ర, ప్రత్యేక ప్రతిభావంతుల ఉపాధ్యాయురాలు స్వర్ణలత, విజయన్, భరత్ , సిఎంఆర్‌టి సత్యేంద్ర కుమార్, నదియా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

తిరుపతి టౌన్: స్థానిక బైరాగి పట్టెడ లోని భవిత సెంటర్‌లో మంగళవారం ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ తహ సున్నీసా బేగం సహాయ సహకారాలతో అంతర్జాతీయ ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి అర్బన్ మండల ఎంఈవో భాస్కర్ నాయక్ హాజరయ్యారు. అతిథులుగా ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహ సున్నిసా బేగం, ఎంజీఎం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కదిరి రవి, రామానాయుడు మున్సిపల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపా ధ్యాయులు ఎన్ భానుమతి హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆ ట్రస్ట్ వంద మంది ప్రత్యేక ప్రతిభా వంతులకు హాట్ బాక్సులు అందించారు. ఈ కార్యక్రమంలోభవిత సెంటర్ ఉపాధ్యాయులు. భవాని, బి జ్ఞానమ్మ, ఎంజీఎం హైస్కూల్ ఉపాధ్యాయులు ఎం ముని శారద, బండి మధుసూదన్ రెడ్డి, రామానాయుడు మున్సిపల్ ప్రైమరీ పాఠశాల హెచ్ఎం ఎన్ భానుమతి, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సుజాత శివకుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీయడం ఉపాధ్యాయులు బాధ్యత అని పుత్తూరు ఎంపిడివో రమేష్ బాబు తెలిపారు. ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం పుత్తూరు భవితా కేంద్రంలో ఎంపీడీవో, ఎంఈఓ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీయుపి మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ అనంతరం విద్యార్థులకు బహుమతులు. జామెంట్రిబాక్స్, భోజనాలు, స్వీట్లు పంపిశారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌వి. సూర్యకుమారి, ఆనంద్, జగదీష్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

దొరవారిసత్రం : ప్రపంచ ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం మండల పరిధిలోని నెలబల్లి యూపీ పాఠశాలను పరిధిలోని భవిత దివ్యాంగుల విద్యాభ్యాస కేంద్రంలో ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంఈఓ 2 కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామయ్య, భవిత సెంటర్ టీచర్లు వరలక్ష్మి, స్రవంతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : రీహాబిలిటేషన్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ డిసేబులెడ్(రెడ్) సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక షాదిమంజిల్‌లో ప్రత్యేక ప్రతిభావంతుల దిన్సోవాన్ని నిర్వహించారు. ప్రత్యేక ప్రతిభావంతుల పిల్లలకు పోటీలు నిర్వహించి దాతల సహకారంతో బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ సంస్థ గౌరవ అధ్యక్షులు మన పాటి రవీంద్ర బాబు , ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్షరీనా, గూడూరు రైల్వే కమర్షియల్ సూపరింటెండెంట్ అరేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తడ: తడ భవిత కేంద్రంలో ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవంను మండల ఎంఈవో మల్లికార్జున రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవితా కేంద్రంలోని పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపాధ్యాయురాలు కల్పన, ప్రియాంక వివరించారు. ఫిజియోథెరపీస్ట్ శిరీష పిల్లలకు, తల్లిదండ్రులకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను అందించారు. తమ పిల్లలకు భవితా కేంద్రం ద్వారా విద్యను, ఆరోగ్యాన్ని అందిస్తున్నందుకు సంతోషంగా వుందని తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తడ ప్రధానోపాధ్యాయులు సురేష్, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, తల్లిదండ్రులు, మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



తడలో

రామచంద్రపురం: ప్రత్యేక ప్రతిభావంతులను ప్రేమతో ఆదరించాలని మండల విద్యాశాఖ అధికారి 1 మార్కొం డయ్య నాయుడు అన్నారు. మంగళవారం మిట్టూరు భవిత కేంద్రంలో అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 జయవేలు పాల్గొన్నారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా వంతులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోట : కోట మండలం భవిత కేంద్రం వద్ద ఎమ్ ఈ ఓ లు శైలజ,మస్తానయ్య ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోట మేజిస్ట్రేట్ భరత్ కమల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

క్రైం న్యూస్

మద్యం బాటిళ్లు స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ముందస్తు సమాచారంతో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వున్న వ్యక్తి వద్ద బాటిళ్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామని సిఐ తెలిపారు. సిఐ జయచంద్ర కథనం మేరకు.. తమకు అందిన రహస్య సమాచారం మేరకు..ఏర్పేడు మండలం కొత్త వీరాపురం గ్రామానికి చెందిన గాండ్ల రవి(62) ఏర్పేడు పట్టణంలోని వైన్ షాపులో మద్యం కొని అధిక ధరలకు గ్రామంలో అమ్ముతుండగా పట్టుకున్నట్లు చెప్పారు. అతని వద్ద 10 మద్యం సీసాలు, టీవీఎస్ ఎక్సెల్ సూపర్ మోపెడ్ వెహికల్ ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: అతి వేగంగా నడుపుతున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఒకరు మృతి చెందిన సంఘటన ఏర్పేడు మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. తెలంగాణలోని ఖమ్మం జిల్లా, పెద్ది రెడ్డి గూడెం, బ్రాహ్మణ పల్లి కి చెందిన బోనుపల్లి మహేష్ కుమారుడు బోనుపల్లి అనుప్ వయస్సు (32) అతని భార్య తిరుపతిలో కాన్పునకు చేరడంతో ఆమెను చూసి తిరిగి బ్రాహ్మణపల్లికి వెళుతున్న సమయంలో కారు అతివేగంగా నడపంతో టోల్ ప్లాజా డివైడరును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. ఏర్పేడు సిఐ జయచంద్ర వారి బృందం సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌టిసి బస్ ఢీ స్కూటరిస్టు మృతి

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: ఆర్‌టిసి బస్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏర్పేడు మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. సీఐ కథనం మేరకు.. ఏర్పేడు మండలంలోని పల్లం వద్ద తిరుపతి నుండి వెంకటగిరి వైపు వెళుతున్న ఏపీ 26 జెడ్ 0279 నెంబరు గల ఏపీఎస్ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఏపీ 03 ఏ డబ్ల్యు నెంబరు గల స్కూటర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో మోటారు సైకిల్ పై వెళుతున్న ముచ్చువోలు కి చెందిన సుబ్బరామిరెడ్డి (65) రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆర్‌టిసి బస్సు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు పేర్కొన్నారు. పోస్టుమార్టం నిర్వహించేందుకు మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఏర్పేడు సీఐ జయచంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ సర్పంచ్ బాలాజీ మృతి తీరని లోటు: వైసిపి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం తడుకు పంచాయతీ మాజీ సర్పంచ్, వైసిపి సీనియర్ నాయకుల, తడుకు బాలాజీ మృతి పార్టీకి తీరని లోటు అని మాజీ మంత్రి సోదరులు వై కుమారస్వామి రెడ్డి అన్నారు. మంగళవారం వైసిపి నాయకులతో కలిసి తడుకు గ్రామానికి విచ్చేసి బాలాజీ భౌతిక కాయాన్ని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బాలాజీ కుటుంబ సభ్యులను పరామర్శించి ఇలాంటి విపత్కర పరిస్థితులలో ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బాలాజీ పార్టీకి, తడుకు గ్రామానికి ఎనలేని సేవ చేశారని, అలాంటి వ్యక్తి మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, మండలం వైసిపి కుటుంబ సభ్యుల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎయిడ్స్ నివారణ దినోత్సవం

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎయిడ్స్ నివారణ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో పలు చోట్ల అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాళహస్తి స్వెప్ట్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యులు కళావతి, మునిలక్ష్మి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

పంట బీమా నమోదు చేసుకోవాలి: ఎంఏవో

ప్రజాశక్తి- యర్రావారిపాలెం: రబీ సీజన్లో ప్రతి రైతు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బాలాజీ బాషా తెలిపారు. మండలంలోని కమలయ్య గారిపల్లి గ్రామంలో ఉదయమాణిక్యం గ్రామ వ్యవసాయశీలంలో పొలం పిలుస్తోందని మంగళవారం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ బీమా పథక సాయం లభించాలంటే ప్రతి ఒక్కరూ వేరుశనగకు ఎకరానికి ప్రీమియం రూ.450 చెల్లించాలన్నారు. మట్టి నమూనా భూసార పరీక్షలు ఆగిన మోతాదులో ఎరువుల వాడకం విత్తన శుద్ధి గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించండి

సిఎంకు ఎమ్మెల్యే వినతి



సిఎంకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ముఖ్యమంత్రి కార్యాలయంలో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ కలిసి వినతిపత్రం అందించారు. నియోజకవర్గ సమస్యలపై విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కోసల నగరం పారిశ్రామిక అభివృద్ధి ,పుత్తూరు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి స్థాయి వంద పడకలకు పెంచాలని, అభివృద్ధి కార్యక్రమాలు, నియోజకవర్గ సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రి ల్లో చికిత్స చేయించుకుని తన వద్దకు వచ్చిన వారికి సిఎం సహాయ నిధి ఆర్థిక సాయం అందించాలని కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి మాట్లాడుతూ పరిశీలించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రత్యేక ప్రతిభావంతులకు శాశ్వత ఉపాధి కల్పించాలి

పట్టెడన్నం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మణికంఠ



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మణికంఠ

రామచంద్రపురం(చంద్రగిరి): అంతర్జాతీయ ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పట్టెడన్నం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మణికంఠ మంగళవారం పూలమాలవేసి నివాళులర్పించారు. చంద్రగిరి పాతపేట టవర్ క్లాక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పట్టెడన్నం సేవా సమితి దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రతిభావంతుల పట్ల వివక్ష చూపిస్తోందని వికలాంగులకు అందాల్సిన సంక్షేమ పథకాలు సకాలంలో అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాక్ లాగ్ పోస్టులు భర్తీ మెడికల్ కార్డులు పంపిణీ లో జాప్యం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ప్రత్యేక ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టెడన్నం సేవా సమితి సంఘం సభ్యులు,ఉషారాణి, సునీత, సుజాత,దమ్ము రాయుడు, డి సునీత, గుర్రమ్మ పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ పోటీల్లో శ్రీకాళహస్తి వాసి సత్తా



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తిరుపతిలో నిర్వహించిన ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల అండర్-22 విభాగం బాడీ బిల్డింగ్ పోటీల్లో శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన షేక్ సమ్మద్ సత్తా చాటాడు. రెండో స్థానం సాధించి నిర్వాహకుల నుంచి ప్రశంసలు, ప్రశంసా పత్రం అందు కున్నారు. షేక్ సమ్మద్ పట్టణం లోని సందీప్ జిమ్ లో శిక్షణ పొందు తున్నాడు.

వికలత్వ ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందించాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో నిర్వహిస్తున్న సదరం క్యాంపులో అర్హులైన ప్రత్యేక ప్రతిభావంతులకు వికలత్వ ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందేలా వైద్యులు చొరవ చూపాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ సూచించారు. మంగళవారం ఆమె ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్యాన్ని, మౌలిక వసతులపై ఆరా తీశారు. వికలత్వ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరుగుతుందని ఫిర్యాదులు రావడంపై ఆమె స్పందించారు. ఆలస్యం కాకుండా చూడాలని సూపరింటెండెంట్ విజయలక్ష్మికి సూచించారు. కొత్త ఏడాదిలో కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇస్తున్న సందర్భంగా వికలత్వ ధ్రువీకరణ పత్రాల జారీలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా అది ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు గారుస్తోందన్నారు.

వరద ఉధృతికి ఇద్దరు గల్లంతు

ఒకరు మృతి...



ప్రజాశక్తి - వాకాడు (తిరుపతి జిల్లా): ఫెంగల్ తుపాను ఉధృతికి తిరుపతి జిల్లాచిట్టమూరు మండల పరిధిలోని బాలచంద్రారెడ్డి భవనం దగ్గరలో బైక్ సహా ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. కొత్తగుంట నుంచి మల్లం వెళుతున్న సందర్భంగా ఈ ఘటన జరిగింది. స్థానికుల సమాచారం మేరకు...కొత్తగుంట చికెన్ షాపులో మధురెడ్డి (45), ఒరిస్సా నుంచి వలస వచ్చిన షారుక్ (26) రెండేళ్లుగా పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం మల్లం వైపు వెళుతుండగా వరద ఉధృతికి ద్విచక్రవాహనం సహా గల్లంతయ్యారు. వారి ఆచూకీ కోసం ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టగా, సాయంత్రం మూడు గంటల సమయంలో మధురెడ్డి మృతదేహం దొరికింది. షారూక్ కోసం గాలిస్తూనే ఉన్నారు. మధురెడ్డి తండ్రి రామిరెడ్డి కోట మండలం జరుగుమల్లి కొత్తపాలెం వాస్తవ్యుడు. మల్లం రోడ్డులో పోలీసు పహారా ఉన్నప్పటికీ వరద నీటిలో వీరూ వెళుతూ ద్విచక్రవాహనం సహా కొట్టుకుపోయారు. ఆ ప్రాంతంలో సిఐ కవాతు, ఆర్ డివో ఆకాశ్, జిల్లా సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఎస్పి, సిఐ, ఎస్ఐ సహా సంఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బంది ద్వారా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. గంట లోతు ఎక్కువగా ఉండడంతో షారూఖ్ ఆచూకీ రాత్రియునా లభించలేదు.

సాగునీటి సంఘాల ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించండి

ఇరిగేషన్ డిఈఈ చంద్రారెడ్డి సురేష్

ప్రజాశక్తి -రామచంద్రపురం: మండలంలో నీటి పారుదల శాఖకు చెందిన 12 చెరువులకు 8వ తేదీ నిర్వహించే సాగునీటి సంఘాల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రా రెడ్డి సురేష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మాట్లాడుతూ రాయల చెరువు, అనుపల్లిచెరువు, కుప్పం బదురు చెరువు, కోడి చెరువు, పుల్లప్పవాగు చెరువు, పిల్లారికొన చెరువు, అన్నె చెరువు, బొప్పరాజుపల్లి చెరువు, సంగటి ముద్దల కోన చెరువు, గుండ్ల వంక చెరువు, అన్న స్వామి గండి చెరువు, తీర్థ కోన చెరువులకు సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ నెల 5వ ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశించారు. 8వ తేదీ నీటి సంఘాల సభ్యుల ఎన్నిక, అనంతరం సభ్యులను సమావేశపరిచి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడి ఎన్నిక నిర్వహణ చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిరా, తహశీల్దారు వెంకటరమణ, ఇరిగేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం ఎత్తిరాజులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇరిగేషన్ డిఈఈ చంద్రారెడ్డి సురేష్

అదానిపై చర్యలు తీసుకోవాలి: సిపిఎం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : పారిశ్రామిక వేత్త అదానిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. గూడూరు సిపిఎం కార్యాలయంలో 'అదాని అవినీతి పాలకుల మూగనోము ' సంచికను సిపిఎం గూడూరు ప్రాంతీయ ఆర్గనైజర్ జోగి శివకుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించి పలు ప్రాంతాల్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోగి శివ కుమార్ మాట్లాడుతూ అదానిపై అమెరికాలో కేసు నమోదయిందని ఆయనకు మోడీ ప్రభుత్వం అండగా వుందన్నారు. 'అతనిపై ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టక పోవడం వెనుక ఆంతర్యం ఏమిటి?' అని ప్రశ్నించారు. మోడీ అధికారం చేపట్టినప్పటి నుండి జాతీయ సంపదను దోచు కుంటున్న కార్పొరేట్ల కు ఊడిగం చేస్తూ, వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. అదానిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పుట్ట శంకరయ్య, శ్రీనివాసులు , సురేష్, అడపాలప్రసాద్ , చంద్రయ్య పాల్గొన్నారు.



ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

శివాలయ భూములు కాదు..ప్రభుత్వ భూములు

- ఆ స్థలంలో నిర్మాణాలు ఆపివేయాలి
- ట్రస్ట్ నిర్వాహకుడుకి నోటీసులు
- శివాలయ భూముల పరిశీలనలో తహశీల్దారు

ప్రజాశక్తి -రామచంద్రపురం: మండలంలోని రేకుల చేనులో జన్మస్థల శివాలయానికి ప్రభుత్వం ఎలాంటి భూములు కేటాయించలేదని, నిర్మాణాలు చేపడుతున్న భూములు ప్రభుత్వ భూములని మండల రెవెన్యూ తహశీల్దారు కె వెంకటరమణ పేర్కొన్నారు. రేకుల చేను గ్రామంలో ప్రభుత్వ భూములను రెవెన్యూ సిబ్బంది మంగళవారం పరిశీలించారు. మండలంలోని రేకలచేను గ్రామం సమీపాన జన్మస్థల శివాలయం పేరుతో అనుపల్లి రెవెన్యూ లెక్క దాఖలాలోని కుంటలు, గుట్ట పోరంబోకు స్థలాలను (ప్రభుత్వ భూమిని) గ్రామానికి చెందిన కొర్లగుంట గుర్నాథరెడ్డి ఆక్రమించి అక్రమకట్టడాలు చేపడుతున్న నేపథ్యంలో గ్రామంలోని బండి దేవరాజులు రెడ్డి, మరి కొంతమంది గ్రామస్తులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక తహశీల్దారు కే వెంకటరమణ, ఆర్ఐ లక్ష్మీనారాయణ, మండల సర్వేయర్ రమేష్ బాబు జన్మస్థల శివాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నిర్మాణాలను పరిశీలించి, ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని సర్వే చేశారు.. రికార్డులను పరిశీలించి ఆ భూములు ప్రభుత్వానికి చెందినవి అందులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని నిర్వాహకులు కే గురునాథరెడ్డికి నోటీసులు ఇస్తామని తహసిల్దార్ తెలిపారు. రేకుల చేను గ్రామం వద్ద ఉన్న జన్మస్థల శివాలయం ట్రస్ట్ పేరుతో ప్రభుత్వ భూములను ఎక్కువ మొత్తంలో ఆక్రమించారని రెవెన్యూ అధికారు లు గుర్తించారు. ఆ భూములలో ప్రభుత్వ భూములను హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఆ భూమిలోకి ఎవరైనా ప్రవేశిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులుహెచ్చరించారు,. ఆ స్థలంలో చేపడుతున్న నిర్మాణాలను వెంటనే ఆపివేయాలని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దారు హెచ్చరించారు.



శివాలయ భూములను తనిఖీ చేస్తున్న తహశీల్దారు

సర్వభూపాల వాహనంపై పద్మావతి

ప్రజాశక్తి -తిరుమల: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజు మంగళవారం ఉదయం అమ్మవారు సర్వభూపాల వాహనంపై కాళీయమర్దనుడి అలంకారంలో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులను కటాక్షించారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. వాహనసేవల్లో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఈవో జె శ్యామల రావు, జెఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, అధికారులు పాల్గొన్నారు.

నరాల వ్యాధుల వైద్యశిబిరం

జనతా క్లినిక్ డాక్టర్ మల్లి జగదీష్ రాక

ప్రజాశక్తి -కోట : నరాల సంబంధిత వ్యాధులకు బుధవారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహిస్తామని ప్రత్యేక స్పెషలిస్తు వైద్యులు వైద్య పరీక్షలు చేస్తారని ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు కిమ్స్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర పేర్కొన్నారు. కోట ఎన్‌సీఆర్ నగర్ లో ఉన్న జనతా క్లినిక్ ఆసుపత్రి కి వస్తున్నట్లు స్థానిక జనతా క్లినిక్ డాక్టర్ ఎమ్ జగదీష్ తెలిపారు. మంగళవారం డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ ప్రతి నెలా నెల్లూరు నుండి మొదటి బుధవారం కోట జనతా ఆసుపత్రిలో అందుబాటులో ఉండి చికిత్స అందిస్తారని పేర్కొన్నారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో నరాల వ్యాధి సమస్యలతో బాధపడే వారు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పక్షవాతం, మూర్ఛ వ్యాధి, తలనొప్పి,వెన్నుపూస,మూతి వంకర, కాళ్ళు చేతులు తిమ్మిర్లు,వణుకు, తలతిరుగుట, కండరాలు, నరాల బలహీనత, నీరసం, మెదడు, మతిమరుపు, కాళ్లు లాగుట, గుంజుటం వంటి లక్షణాలు ఉంటే తప్పకుండా వచ్చి పరీక్షలు చేసుకుని చికిత్స పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అప్పాయింటు మెంటుకు 9738577366, 9642414572 ఫోన్ నెంబర్‌లను సంప్రదించాలన్నారు.

కుష్టు, క్షయపై సమగ్ర సర్వే చేపట్టండి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: గ్రామాల్లో కుష్టు, క్షయపై అవగాహన కల్పించి సమగ్ర సర్వే చేపట్టాలని జిల్లా కుష్టు ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి అన్నా రు. మంగళవారం భాకరా పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా దినోత్సవంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా. వారు మాట్లాడుతూ కుష్టు, క్షయ వ్యాదులపై అవగాహన కల్పించారు. గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించే పత్రాలని సూచించారు. రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ హేమంత్ రెడ్డి , ఫిజియో థెరపిస్ట్ వెంకట రమణ, డిప్యూటీ డెమో కిరణ్ కుమార్ , సూపర్ వైజర్, దేవానంద్ ఇతర సిబ్బంది, ఎమ్ఎల్ హెచ్‌పిలు, ఏఎన్ఎమ్‌లు, ఆశ కార్య కర్తలు పాల్గొన్నారు.

నేత్ర దానం

ప్రజాశక్తి -వరదయ్యపాలెం: బజారు వీధికి చెందిన సీనియర్ చేనేత కార్మికుడు, కాట్లు గోవర్ధన్(63) మంగళవారం మృతి చెందారు. సూళ్లూరుపేటకు చెందిన ఆచార్య భరద్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో నేత్ర దానం దృష్టిలో ఉంచుకుని గోవర్ధన్ కుటుంబ సభ్యులు సంస్థ వారికి మృతి వార్తను తెలిపారు. సంస్థ సమాచారం మేరకు శంకర నేత్రాలయ వారు భౌతిక దేహం వద్దకు చేరుకుని నేత్రాలను సేకరించారు. తమ కుటుంబ సభ్యులు మరణించడన్న పుట్టెడు దుఃఖంలో వున్నా నేత్రదానం చేయడం హర్షించదగ్గ విషయం అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు దాత కుటుంబానికి వారు ధన్యవాదాలు తెలిపారు.

భూ అక్రమాలపై విచారణ జరపండి: జనసేన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సాగించిన భూ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట వినుత రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్ కు విన్నవించారు. కోట వినుత దంపతులు మంగళవారం విజయవాడలో మంత్రులను కలిసి శ్రీకాళహస్తి ప్రాంత తాజా రాజకీయ పరిస్థితులను వివరించారు. వెంటనే మధుసూదన్ రెడ్డి అక్రమాలపై విచారణ కమిటీ వేయాలని కోరారు.

వైష్ణవ కోనేరు పవిత్రతను కాపాడండి..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని జయరామారావు వీధిలోని వైష్ణవి కోనేరు పవిత్రతను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. కోనేరు పరిసరాలు పార్కింగ్ ప్రదేశాలుగా మారుతున్నాయని, మందు బాబులు మద్యం తాగుతూ అపవిత్రం చేస్తున్నారని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కోనేరు పవిత్రతను కాపాడేందుకవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదంలో కాలు కోల్పోయిన వ్యక్తికి ఆర్థికసాయం

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి): చంద్రగిరి మండలం భీమవరం గ్రామానికి చెందిన సంగీత (42) రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోవడంతో మంగళవారం కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఒక లక్ష రూపాయల చెక్కును అందించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నారావారిపల్లి పర్యటనకు వచ్చిన సందర్భంలో తాను ప్రమాదంలో కాలు పోగొట్టుకొని ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నానని సదరు వ్యక్తి విన్నవించారు. దీంతో చంద్రబాబు నాయుడు సంగీతకు ఆర్థిక సాయం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఆ ఆదేశాల మేరకు కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఒక లక్ష రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆ వ్యక్తికి అందించారు.

'స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 13' ఆవిష్కరణ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: భారతదేశపు అత్యంత వేగవంతమైన స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 13 ఆవిష్కరించినట్లు ఐక్యూ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిపున్ మరియా తెలిపారు. ఇది భారతదేశంలో కాల్కమ్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌సెట్‌తో కూడిన మొట్టమొదటి స్మార్ట్‌ఫోన్‌లలో ఒకటన్నారు. ఈ ఐక్యూ 13 12జీబీం256జీబీ రూ. 54,999 (ఎఫెక్టివ్ ప్రైస్ రూ. 51,999), 16జీబీం512జీబీ రూ. 59,999 (ఎఫెక్టివ్ ప్రైస్ రూ. 56,999) ధరలలో ఉందన్నారు. ఇది రెండు రంగులలో లభ్యమవుతుందని తెలిపారు. అవి లెజెండ్, నార్డో గ్రే రంగులలో కలవన్నారు. ప్రీ-బుకింగ్ కోసం డిసెంబర్ 5 మధ్యాహ్నం 12 గంటలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఫస్ట్ సేల్ డిసెంబర్ 11, 2024 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వివో ప్రత్యేక స్టోర్లు, ఐక్యూ ఈ-స్టోర్, అమెజాన్. ఇన్ లో ప్రారంభమవుతుందని తెలిపారు.

టిడిపి సభ్యత్వం భవిష్యత్తుకు భరోసా: మమత

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): టిడిపి సభ్యత్వంతో ప్రతి కార్యకర్త భవిష్యత్తుకు మంచి భరోసా లభిస్తుందని ముత్యాలరెడ్డిపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచి మమత అన్నారు. మంగళవారం తిరుపతి నగర పాలక సంస్థ పరిధి ఎల్ ఎస్ నగర్ లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు రమేష్, సురేష్, సతీష్, రాజా, పునీత్ పాల్గొన్నారు.